

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

రైల్వేకోడూరులో ఎంపీ మిథున్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. - 8లో



మదనపల్లెకు కేంద్ర విద్యాసంస్థ

విద్యా కేంద్రంగా పేరు పొందిన మదనపల్లెకు కేంద్రీయ విద్యాలయం మంజూరైంది. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. - 8లో



తోడేళ్లన్నీ ఏకమైనా ప్రజలు నమ్మరు

రాష్ట్రంలో తోడేళ్లన్నీ ఏకమైనా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని సంక్షేమ, అభివృద్ధి పథకాలతో తిరిగి వైఎస్ జగన్‌ను సీఎంను చేస్తారని ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. - 8లో

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

- 85 శాతం పోలింగ్ జరిగేలా ప్రత్యేక ప్రణాళిక
- ఆరుగురు పరిశీలకులతో నిఘా
- ఎన్నికల కమిషన్ నుంచి జిల్లాకు చేరిన ఈవీఎంలు, వీవీ ప్యాట్స్, కంట్రోల్ యూనిట్లు
- ఎన్నికల విధులకు 11065 మంది పీఓ, ఏపీఓ, ఓపీఓలు, ఇతర సిబ్బంది
- సి–విజిల్ యాప్‌కు వచ్చిన ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కారం
- 85 ఏళ్లు పైబడిన 400 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు
- జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు తావు లేకుండా చర్యలు
- 'సాక్షి'తో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్

సాక్షి ఇంటర్వ్యూ



సాక్షి రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఎన్నికల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు వెళుతున్నాం. పోలింగ్ శాతం పెంపునకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నాం. సి–విజిల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నాం. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎక్కడా కూడా ఉల్లంఘనకు తావు లేకుండా చూస్తున్నాం. కోడ్‌ను ధిక్కరిస్తే ఏ పార్టీ అయినా సరే ఉపేక్షించకుండా కేసులు నమోదు చేస్తున్నాం. స్ట్రాంగ్ రూములకు మూడంచెల భద్రతను కల్పించాం. పోలింగ్ సిబ్బంది నియామకం పూర్తయింది. వారికి శిక్షణ కూడా ఇచ్చాం. అయితే ఈసారి ఎన్నికల్లో ఈవీఎంలు మొరాయించిన మరుక్షణమే మరమ్మతులు చేసేలా టెక్నికల్ టీములు కూడా సిద్ధంగా ఉన్నాయి.. అని అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

అక్రమాలకు తావు లేకుండా ఎన్నికలు

జిల్లాలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. ఎక్కడా కూడా అక్రమాలకు తావు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 17 కేసులు నమోదు చేశాం. అలాగే ఇప్పటివరకు 22 మంది వలంటీర్లు, 8 మంది కాంట్రాక్టు ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నాం. జిల్లాలో అక్రమాలు నివారించేందుకు 18 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా రూ. 1.47 కోట్ల నగదు, రూ. 5.06 కోట్ల విలువైన మద్యం, వస్తువులను సీజ్ చేశాం. జిల్లాలో సి–విజిల్ యాప్‌కు 216 ఫిర్యాదులు రాగా, ఆయా ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోనే పరిష్కరించాం.

ఆరుగురు పరిశీలకులతో ప్రత్యేక నిఘా

జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఎన్నికల సంఘం పరిశీలకులుగా నియమించింది. అన్నిరకాల అంశాలను పర్యవేక్షించేందుకు జిల్లాకు ఆరుగురు పరిశీలకులు వచ్చారు. మొదట ముగ్గురు అధికారుల బృందం ఉండగా, ఈనెల 24 నుంచి మరో ముగ్గురు కలుపుకుని ఆరుగురు అధికారుల బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ఎన్నికల విధులకు 11065 మంది పోలింగ్, ప్రిసైడింగ్ అధికారులు

జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అధికారుల నియామకం ఎప్పుడో పూర్తయింది. వాటికి సంబంధించి పీఓ, ఏపీఓలు 3688 మంది ఉండగా, అలాగే ఓపీఓలు 7377 మందిని నియమించారు. వీరందరికీ జిల్లా కేంద్రంలో శిక్షణ కూడా ఇప్పటివరకు రెండుమార్లు ఇచ్చాం. మార్చి 30వ తేదీన ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం మే 6వ తేదీ వరకు కొనసాగుతూనే ఉంటుంది. వీరికి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై శిక్షణలో సూచనలు, సలహాలు ఇస్తాం.

జిల్లాలో 15 మోడల్ పోలింగ్ స్టేషన్లు


అన్నమయ్య జిల్లాలో మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రధానంగా మిగతా పోలింగ్ కేంద్రాలతో పోలిస్తే ఇక్కడ ప్రత్యేక వసతులు ఉంటాయి. మోడల్ పోలింగ్ స్టేషన్లలో ప్రధానంగా ఓటింగ్‌ను ప్రోత్సహించేలా ముగ్గులు వేయడం, అన్ని రకాల సౌకర్యాలు, వృద్ధులకు ప్రత్యేకంగా క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ మోడల్ పోలింగ్ స్టేషన్లు ప్రత్యేక ఆకర్షణగా... ఓట్ల పండుగను ప్రతిబింబించడంతోపాటు జిల్లా ప్రాభవం చాటేలా చూస్తున్నాం.

ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ సిద్ధం



అన్నమయ్య జిల్లాలో ఎన్నికలకు సంబంధించి 1609 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఎన్నికల్లో వినియోగించేందుకు అవసరమైన బ్యాలెట్ యూనిట్లు 3874, కంట్రోల్ యూనిట్లు 3874, వీవీ ప్యాట్స్ 4192 అవసరం కానుండగా, జిల్లాలో ప్రస్తుతం బ్యాలెట్ యూనిట్లు 4693, కంట్రోల్ యూనిట్లు 4264, వీవీ ప్యాట్స్ 4639 అదనంగా ఉన్నాయి. జిల్లాలో ఎక్కడా ఈవీఎంలు మొరాయించకుండా ముందురోజే ఒకసారి వాటిని పరిశీలిస్తున్నాం. ఒకవేళ ఎక్కడైనా మొరాయిస్తే వెంటనే సమాచారం అందించేలా పోలింగ్ అధికారులకు తెలియజేశాం. జిల్లాలో ఏర్పాటు చేసిన టెక్నికల్ టీములు నిమిషాల వ్యవధిలోనే అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరించనున్నారు.

పోలింగ్ 85 శాతానికి పైగా పెంచడమే లక్ష్యం



సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో 85 శాతం పోలింగ్ నమోదయ్యేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాము. జిల్లాలో 14,22,511 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 6,98,292 మంది ఉండగా, మహిళలు 7,24,095 మంది, ఇతరులు 124 మంది ఉన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు అన్ని నియోజకవర్గాల్లో అనేక రకాల కార్యక్రమాలు చేపట్టాం. ప్రధానంగా పట్టణాలు, గ్రామాల్లో ర్యాలీలు, క్విజ్ పోటీలు, సమావేశాలు, సినీ నటుల ద్వారా సోషల్ మీడియాలో ప్రచారం ఇలా అన్ని రకాలుగా ప్రత్యేక చర్యలు చేపట్టాం.

పండుటాకులకు పోస్టల్ బ్యాలెట్



జిల్లాలో 85 సంవత్సరాలు నిండిన పండుటాకులకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాము. జిల్లాలో సుమారు 27 వేల మంది 85 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. వారందరికీ ఫారం12–డి ఇచ్చాం. అయితే 350-400 మంది మాత్రమే ఆసక్తి చూపారు. మిగిలిన పండుటాకులకు అందరూ కూడా పోలింగ్ కేంద్రానికే వచ్చి ఓటు వేస్తామని రాతపూర్వకంగా తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో నియామకాలు

కడప కోటిరెడ్డిసర్కిల్: రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.

చిన్నమండెం: మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా కుట్టగొల్ల అమ్మాజి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా తంతం విశ్వనాథరెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా ఉలెతుల చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా తలారి రెడ్డెప్ప, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ నజీర్ అహ్మద్, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ రేవన మురళీమోహన్, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా భూమరపు రమణయ్య, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్ బిడసాని రెడ్డెప్ప, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా పద్మాటికోన వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా యండపల్లి ధనుంజయరెడ్డి, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా భూమసాని సురేంద్రారెడ్డి, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా కొల్లా శంకర్‌రెడ్డి నిమితులయ్యారు.

చిట్వేలి: మహిళా మండలం ప్రెసిడెంట్‌గా పందేటి సావిత్రమ్మ, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా దక్షిరాజు గిరిబాబురాజు, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా ఓబినేని ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా గానుగపెంట ఈశ్వరయ్య, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా ఓబిలి చెంగ్రలాయులు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ బాదుల్లా సాహెబ్, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా ఆనల సుబ్రమణ్యం రెడ్డి, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా మోసతి హజరత్‌రెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా మాదినేని కనకరాజు, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా తుపాకుల బాల నరసింహులు, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా కస్తూరి లక్ష్మయ్యనాయుడు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా అంబరాపు రాము నియమతులయ్యారు.

గాలివీడు: మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా నాగేశ్వరమ్మ, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా జి.రెడ్డెప్పరెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా వి.నాగేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా వి.రాజకుమార్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా శంకర్‌నాయక్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ మన్సూర్, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా జె.హర్షవర్ధన్‌రెడ్డి, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా సింగినల శ్రీనివాసులు, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.భానుమూర్తిరెడ్డి, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా రత్నమయ్య, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా రంగంరెడ్డి రామాంజులరెడ్డి, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ నిజాముద్దీన్, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా కె.శివారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా జి.రామాంజులు నియమితులయ్యారు.

లక్కిరెడ్డిపల్లె: మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా సిద్దిఖ హరిత, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా మల్‌రెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా కదిరి నాగేంద్రబాబు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా ఓబయ్య, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ జాకీర్, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా సామల వెంకట నారాయణరెడ్డి, వైఎస్సార్ సేవా దళ్ ప్రెసిడెంట్‌గా షేక్ నజీర్ హుసేన్, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా వీరబల్లి రవిరాజు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా సాల్‌మన్‌రాజ్‌లు నియమితులయ్యారు.

ఓబులవారిపల్లె: యూత్ వింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డం వెంకటేశ్, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా కె.సుమిత్ర, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా ఎన్.వెంకట సుబ్బారెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా చింతకొమ్మదిన్నె రామమోహన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా బొడ్డు రవిప్రేమ్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా గడ్డం ధర్మయ్య, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ మౌలాన, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా కె.రహమతుల్లా, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీరాముల ఈశ్వరయ్య, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా ఎ.మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా జె.సురేంద్రరాజు, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా ముక్కా రమేష్‌కుమార్‌రెడ్డి, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా జె.కేశవరాజు, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా సానేపల్లి మనోహర్, క్రిస్టియన్ మైనార్టీసెల్ ప్రెసిడెంట్‌గా కొత్త నరసింహులు నియమితులయ్యారు.

పెద్దమండ్యం: మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా పి.యశోదమ్మ, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా బి.శివలింగారెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా జి.కిశోర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా బి.కుమార్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా ఎం.రెడ్డెప్ప నాయక్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా జి.షబ్బీర్, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా పి.నగేష్, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా బి.రామచంద్ర, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్.మల్లికార్జున, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా ఎం.గంగాధర్, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా కె.సందీప్‌కుమార్, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా టి.గణేష్, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా పి.సుధాకర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా జి.నాగేంద్ర నియమితులయ్యారు.

పెనగలూరు: మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా ఎం.జయమ్మ, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా ధనుంజయరెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా ఎల్.సుబ్బరాయుడు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా వి.పుల్లయ్య, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా టి.జయరామయ్య, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ అమీర్ బాష, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా పి.సుబ్బారెడ్డి, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా పి.జగదీష్, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా బీవీ శేషారెడ్డి, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా ఎల్.రవీందర్ నాయుడు, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా కె.కృష్ణయ్యనాయుడు, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా ఎ.నరేంద్ర, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా సి.బాలకృష్ణ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా పి.పవన్‌కుమార్ నియమితులయ్యారు.

రాయచోటి: మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా ఎం.నజిరిన్, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా వేంపల్లె అమీర్‌బాష, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా మూడె హనుమంతునాయక్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ నవాజ్ (క్రిష్), స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ ఫైజన్, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా బందా శంకర్, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా రెడ్డెప్పరెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా యూసుఫ్ అలీఖాన్ పఠాన్, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ ఖాదర్‌బాష, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా గ్రంథే నీలేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కనపర్తి జనార్దన్‌రెడ్డిలు నియమితులయ్యారు.

సంబేపల్లె: మహిళావిభాగం ప్రెసిడెంట్‌గా సాదు అనసూయ, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా పి.అమర్‌నాథరెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా పూజల నాగరాజు, ఎస్సీసెల్ ప్రెసిడెంట్‌గా వై.రామ్మోహన్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా వెంకట రమణ నాయక్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ మహబూబ్‌బాష, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా పల్లపు రాజశేఖర్, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా సహదేవ, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా కె.వాసుదేవరెడ్డి, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా పి.రవీంద్రనాయుడు, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా వి.శ్రీనివాసులురెడ్డి, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా మహదేవపల్లె అశోక్‌కుమార్‌రెడ్డి, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా వి.ప్రతాప్‌రెడ్డి, మైనార్టీ సెల్ విభాగం ప్రెసిడెంట్‌గా మీసాల రెడ్డెయ్య నియమితులయ్యారు.

తంబళ్లపల్లె: మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా ఎం.నాగరత్న, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా పి.రవీంద్రారెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా రవీంద్ర, ఎస్సీ సెల్ విభాగం ప్రెసిడెంట్‌గా ఎం.శివ, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా శంకర్ నాయక్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా ఎం.బావాజీ, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా బి.మల్లికార్జునరెడ్డి, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా సాంబశివారెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా బి.శివారెడ్డి, వైఎస్సార్ టీయూసీ ప్రెసిడెంట్‌గా బీసీ శివారెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా రెడ్డికుమార్, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా వెంకట రమణారెడ్డి, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా సి.మల్లికార్జున నియమితులయ్యారు.

న్యూస్‌రీల్

కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: అన్నమయ్య జిల్లా రాజంపేట లోక్‌సభ స్థానం నుంచి తనకు టికెట్ ప్రకటించి మొండిచేయి చూపడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు నజీర్ అహ్మద్ తెలిపారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల నియామకం తర్వాత పార్టీ కార్యకర్తలకు మేలు జరుగుతుందని భావించామన్నారు. రాజంపేట లోక్‌సభ స్థానానికి తన పేరు ప్రకటించిన షర్మిల చివరి నిమిషంలో హైదరాబాద్ వాసి బషీద్‌కు బీఫారం ఇచ్చారన్నారు. షర్మిల వైఖరికి నిరసనగా తాను రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన



ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న కేంద్ర ఎన్నికల పరిశీలకులు

రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను కేంద్ర ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. శుక్రవారం జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్, పోలీస్ అబ్జర్వర్ దిల్‌నవాజ్ అహమ్మద్‌లు పరిశీలన చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.

నేడు పాలిసెట్

మదనపల్లె సిటీ: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి శనివారం పాలిసెట్–2024 నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. పరీక్షా కేంద్రంలోకి ఉదయం 10 గంటల నుంచి అనుమతిస్తారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. విద్యార్థులు హాల్‌టిక్కెట్, బాల్ పాయింట్ పెన్, హెచ్‌బీ పెన్సిల్, ఎరేజర్, షార్ప్‌నర్ వెంట తీసుకుని వెళ్లాలి. సెల్‌ఫోన్, కాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. పాలిసెట్ -2024కు మదనపల్లెలో రెండు కేంద్రాల్లో ఏర్పాటు చేశారని జీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ ఓబులేసు తెలిపారు. రెండు కేంద్రాల్లో 1641 మంది పరీక్షలు రాయనున్నారు. బి.టి.కాలేజీలో 700 మంది, జ్ఞానాంబిక డిగ్రీ కాలేజీలో 941 మంది హాజరుకానున్నారని తెలిపారు.

పువ్వులన్నీ విరిసె..సీతాపతి మురిసె



పుష్పయాగంలో జగదభిరాముడు



పుష్పయాగానికి హాజరైన అశేష భక్త జనం

ఒంటిమిట్ట కోదండ రామాలయంలో నయనానందకరంగా పుష్పయాగం

ఒంటిమిట్ట: ఏకశిలానగరి కోదండ రామయ్య సన్నిధిలో శుక్రవారం పుష్పయాగాన్ని వేడుకగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత పుష్పయాగం, ఏకాంతసేవ నిర్వహించడం సంప్రదాయం. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి తెప్పించిన నయన మనోహరమైన పుష్పాలతో దాశరథిని అర్చించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఈ వేడుకను తిలకించి పులకించిపోయారు.

మువ్వన్నెల..సిరివెన్నెల

ఏకశిలానగరి కోదండ రాముడి సన్నిధిలో శుక్రవారం పుష్పయాగం కనుల పండువగా సాగింది. ఈ కమనీయ ఘట్టాన్ని కనులారా తిలకించి భక్తులు తన్మయత్వం పొందారు. రంగురంగుల పుష్పాలతో జగదభిరాముడికి పుష్పాభిషేకం చేశారు. ఉదయం సుప్రభాత సేవ జరిగింది. ఆలయశుద్ధి, ఆరాధన చేపట్టారు. అనంతరం భక్తులకు సర్వదర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం 5:30 గంటలకు ఆలయ టీటీడీ డిప్యూటీ ఈఓ నటేష్ బాబు ఆధ్వర్యంలో పుష్పప్రదర్శన చేశారు. బెంగళూరు, నాగర్‌కోయిల్, శ్రీరంగం, చెన్నై, తిరుపతి, కడప నగరాల నుంచి 1.5 టన్నుల పుష్పాలను తెప్పించారు. గులాబీ, చామంతి, నూరువరహాలు, సంపంగి, మల్లె, గన్నేరు, మొగలిరేకులు, కనకాంబరాలు, తామర పూలు తీసుకువచ్చారు. తులసిదళాలు, దవనం, పన్నీరు, మరవం పత్రాలతో సీతారామలక్ష్మణ మూర్తులకు పుష్ప నీరాజనం చేశారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి భక్తులను కాపాడేందుకు, స్వామివారికి పూజలు చేసి భూ మాతను ప్రసన్నం చేసుకునేందుకు వైష్ణవాలయాలలో పుష్పయాగం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యాగం నిర్వహించడంతో సమస్త దోషాలు తొలగిపోతాయని వేదపండితులు రాజేష్ భట్టార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పరిశీలన



నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి



పార్లమెంట్ అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషిక్త్ కిషోర్

- రాజంపేట పార్లమెంటు స్థానానికి ఆమోదం : 20 నామినేషన్లు
- అసెంబ్లీ స్థానాలకు 92 ఆమోదం

రాయచోటి: సార్వత్రిక ఎన్నికల్లో మూడో కీలక ఘట్టం ముగిసింది. నామినేషన్ల పరిశీలనను అధికారులు పూర్తి చేశారు. సరైన నమూనాలో లేని నామినేషన్లను తిరస్కరించారు. ఎన్నికల సంఘం అధికారులు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను సజావుగా నిర్వహించారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు, నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు, ధ్రువీకరించబడిన ప్రతినిధులు, ఎన్నికల ఏజెంటు సమక్షంలో ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి నామినేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన నామినేషన్లను ఆయా ప్రాంతాలలోని రిటర్నింగ్ అధికారులు పరిశీలించారు. రాజంపేట–24 స్థానానికి 61 నామినేషన్లు, 6 అసెంబ్లీ స్థానాలకు 245 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అయితే వీటిలో ఒక్కొక్క వ్యక్తి రెండు నుంచి ఐదు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అలాంటి వాటిలో ఒక్కొక్కటి చొప్పున లెక్కలోకి తీసుకొని మిగిలిన వాటిని పక్కన పెట్టారు.

- రాజంపేట లోక్‌సభ స్థానంలో 33 మంది అభ్యర్థులకుగాను 13 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించగా 20 మంది నామినేషన్లను ఆమోదించారు.

అసెంబ్లీ నియోజకవర్గాలు..

స్థానం	అభ్యర్థులు	తిరస్కరణ	ఆమోదం
రాజంపేట	25	11	14
రాయచోటి	24	6	18
తంబళ్లపల్లె	19	7	12
పీలేరు	15	3	12
మదనపల్లి	19	4	15
కోడూరు	33	12	21

శ్రమించి.. సాధించి

- సివిల్స్ ఫలితాల్లో మెరిసిన నాగభరత్
- కడప కుర్రోడికి 580వ ర్యాంకు
- కలెక్టర్ కావడమే లక్ష్యం

కడప ఎడ్యుకేషన్: కడప నగరం విజయదుర్గా కాలనీకి చెందిన మద్రిపాటి నాగభరత్ తల్లిదండ్రుల కోరిక మేరకు రూ. 15 లక్షల సాఫ్ట్‌వేర్ వేతనాన్ని వదులుకుని కలెక్టర్ కావడమే లక్ష్యంగా సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమయ్యాడు. ఇటీవల విడుదలైన యూపీఎస్‌సీ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో 580వ ర్యాంకును సాధించి ఐపీఎస్‌కు ఎంపికయ్యాడు. కానీ తన లక్ష్యం ఇది కాదని రానున్న రోజుల్లో ఐఏఎస్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నాడు.

అమ్మానాన్నలే మార్గదర్శకులు..

మద్రిపాటి నాగరాజు(వ్యవసాయశాఖ ఏడీ), తల్లి దివంగత సునందల కుమారుడు మద్రిపాటి నాగభరత్. 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు కడప నాగార్జున మోడల్ స్కూల్‌లో చదివాడు. తరువాత 10వ తరగతి, ఇంటర్ కడపలోని నారాయణ ఒలంపియాడ్‌లో పూర్తి చేశాడు. తరువాత జేఈఈలో 396వ ర్యాంకు సాధించి కలకత్తా ఖరగ్‌పూర్ ఐఐటీలో ఇంజినీరింగ్ ఈసీ పూర్తి చేశాడు. అక్కడే ఎంటెక్ పూర్తి చేసి రూ. 15 లక్షల వేతనంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అయితే తన తల్లిదండ్రుల కోరిక మేరకు లక్షలాది రూపాయల వేతనాన్ని వదిలేసి ఢిల్లీలోని వాజీరావు కోచింగ్ సెంటర్‌లో ఏడాది పాటు ఐఏఎస్‌కు కోచింగ్ తీసుకున్నాడు. తరువాత హైదరాబాదుకు వచ్చి వివేకానంద, బాలలత గైడెన్స్‌తో సివిల్స్‌కు సన్నద్ధమయ్యాడు. 2022లో ఇంటర్వ్యూ వరకు వెళ్లి వెనక్కు వచ్చాడు. ఇంతటితో నిరాశ చెందకుండా వారి మార్గదర్శకత్వంలోనే మళ్లీ ఆన్‌లైన్ కోచింగ్ తీసుకుంటూ ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో 580వ ర్యాంకు సాధించాడు. ఈ ర్యాంకుతో ఐపీఎస్ రావచ్చని అయితే తన లక్ష్యం ఐఏఎస్ అని చెబుతున్నాడు.

నిరాశ చెందకుండా..

తన చిన్నతనంలో తమ తండ్రి కలెక్టర్ అంటే ఏమిటి, ఆయన విధులు ఎలా ఉంటాయి, ఆయన అనుకుంటే పేదలకు ఏం చేయవచ్చు, ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చు అనే విషయాలను తనకు తెలిపేవాడు.. తమ తల్లి కోరిక కూడా తాను కలెక్టర్ కావడమే.. తమ తండ్రి స్ఫూర్తి, తల్లి కోరిక మేరకు చిన్నప్పటి నుంచే కలెక్టర్ కావడమే లక్ష్యంగా ముందుకు సాగాను. అయితే ఎంటెక్ తరువాత పలుమార్లు సివిల్స్‌కు సిద్ధవయ్యాను. 2022లో మాత్రం ఇంటర్వ్యూ వరకు వెళ్లి ఆగిపోయాను. అయితే అంతటితో నిరాశ చెందకుండా తల్లిదండ్రుల స్ఫూర్తితో మళ్లీ శ్రమించి ఇటీవల విడుదలైన సివిల్స్‌లో 580వ ర్యాంకు సాధించాను. ఈసారి సివిల్స్‌లో కచ్చితంగా మంచి ర్యాంకు సాధించి ఐఏఎస్ కావడమే తన ముందున్న లక్ష్యం.. అని మద్రిపాటి నాగభరత్ తెలిపారు.

పేదరిక నిర్మూలన లక్ష్యంగా...



తాను ఐఏఎస్‌కు ఎంపికై పేదరిక నిర్మూలనకు కృషి చేయడంతోపాటు విద్య, ఆరోగ్యం, స్కిల్స్ అభివృద్ధిపైన ప్రత్యేక చర్యలు తీసుకుంటాను. తమ తండ్రి వ్యవసాయశాఖలో ఏడీగా పనిచేస్తున్నారు. రైతుల కష్టాల గురించి పలుమార్లు తెలిపేవారు. వారి కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తాను.. అని నాగభరత్ తెలిపారు.



తండ్రి మద్రిపాటి నాగరాజు (వ్యవసాయశాఖ ఏడీ)తో నాగభరత్

క్లుప్తంగా

జువాలజీలో డాక్టరేట్


ప్రసాద్‌రెడ్డి

వైవీయూ : కడప నగరంలో పర్యావరణ మిత్ర సమూహం సొసైటీ నిర్వహిస్తూ, ఓబులవారిపల్లె మండలం తల్లంవారిపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మూల ప్రసాద్‌రెడ్డికి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ఎవాల్యుఏషన్ ఆఫ్ కౌమారిన్ యాస్ ఎ పొటెన్షియల్ యాంటీ కన్వల్సంట్: ఆన్ ఇన్ వైవో అండ్ ఇన్ సిలికో అప్రోచ్ ఆన్ ఏపీలెప్సి' అనే అంశంపై ఎస్వీయూ జువాలజీ ప్రొఫెసర్ కె.ఎల్లమ్మ గారి పర్యవేక్షణలో పరిశోధనా పత్రం సమర్పించినందుకు ఈయనకు డాక్టరేట్ ను ప్రధానం చేసినట్లు ఎస్వీ యూనివర్సిటీ పరీక్షల విభాగం అధిపతి ఈ.దామ్లానాయక్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో మెరిసిన పాలూరు బాలిక


కె.నిత్య

పెద్దముడియం : మండలంలోని పాలూరు గ్రామానికి చెందిన కొణుదుల నిత్య తెలంగాణ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ విషయాన్ని ఆమె తండ్రి ప్రసాద్ రెడ్డి తెలిపారు.నిత్య హైదరాబాద్‌లో కూకట్ పల్లిలోని చైతన్య కళాశాలలో ఇంటర్ చదువుతోందని చెప్పారు.

గుండెపోటుతో ఉపాధికూలీ మృతి


తిరుపాల్‌రెడ్డి మృతదేహం

వేంపల్లె : మండలంలోని రామిరెడ్డిపల్లెలో ఉపాధిహామీ కూలీ గుండెపోటుతో మృతి చెందారు. పని చేస్తుండగా కల్లూరు తిరుపాల్‌రెడ్డి గుండెపోటుకు గురయ్యారు. తోటి కూలీలు అతన్ని హుటాహుటిన పులివెందుల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

చోరీ కేసు ఛేదించిన పోలీసులు

– పోలీసుల అదుపులో ముగ్గురు బాలురు

కడప అర్బన్ : కడప చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో భాగ్యనగర్ కాలనీ, నల్లరాతిమిద్దె పక్కన వీధిలో ఓ ఇంటిలో ఇటీవల దొంగతనం జరిగింది. ఈ సంఘటనకు పాల్పడిన ముగ్గురు బాలురను పాతబైపాస్ సర్కిల్‌లో చిన్నచౌక్ సీఐ పి. నరసింహారెడ్డి, ఎస్‌ఐలు ఎం. మహమ్మద్ రఫీ, పి.రవికుమార్, తమ సిబ్బందితో కలిసి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 62.300 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.చోరీ కేసును ఛేదించిన చిన్నచౌక్ సీఐ, ఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు సి. శివకుమార్, ఎన్. వేణుగోపాల్, జె. రామసుబ్బారెడ్డి, కానిస్టేబుళ్లు పి.వి. శ్రీనివాసులు, పి.ఖాదర్‌హుసేన్, ఏ. శివప్రసాద్, సి. సుధాకర్‌యాదవ్, కె. నాగరాజు, ఎస్.పి. రంతుబాషలను కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ ప్రశంసించారు. రివార్డుల కోసం సిఫారసు చేశారు.

మదనపల్లె సిగలో మరో కేంద్ర విద్యాసంస్థ


మదనపల్లెలో కేంద్రీయ విద్యాలయం నిర్వహణకు తాత్కాలికంగా సిద్ధం చేసిన భవనం

- తాత్కాలిక భవనాలు ఏర్పాటు
- ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభం

మదనపల్లె సిటీ : విద్యా కేంద్రంగా పేరు పొందిన మదనపల్లెకు కేంద్రీయ విద్యాలయం మంజూరైంది. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. మదనపల్లె మండలం వలసపల్లెలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇప్పటికే నియోజకవర్గంలో ఉన్న నవోదయ విద్యాలయంతో పాటు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో మదనపల్లె ఎడ్యుకేషనల్ హబ్‌గా మారింది. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో ఇది సాధ్యమైంది.ప్రతిష్టాత్మక విద్యా సంస్థ మదనపల్లెకు రావడం వల్ల విద్యార్థులకు స్థానికంగా ఉన్నత చదువులు చదివే అవకాశం కలిగింది.

ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు

మదనపల్లె మండలం వలసపల్లె పంచాయతీలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు మదనపల్లె-చిత్తూరు జాతీయ రహదారిపై హైవేకు అనుకుని రెవెన్యూ అధికారులు 6.9 భూమిని సిద్ధం చేశారు. ఇప్పటికే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సంబంధించి హైదరాబాద్, తిరుపతి నుంచి ఉన్నతాధికారులు వచ్చి స్థల పరిశీలన చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేందుకు తాత్కాలిక భవనాలను పరిశీలించారు. అందులో భాగంగా పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో నూతనంగా నిర్మాణం జరుపుకున్న ఓ భవనాన్ని ఎంపిక చేశారు. కేంద్రీయ విద్యాలయాన్ని తాత్కాలికంగా ప్రారంభించేందుకు అవసరమైన తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల నిర్మాణానికి రూ.50 లక్షలకు పైగా ఖర్చు చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచారు.

మోకాలడ్డిన టీడీపీ ప్రభుత్వం

మదనపల్లెకు కేంద్రీయ విద్యాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎంపీ పెద్దిరెడి మిథున్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరు చేయించారు. అయితే స్థల సేకరణకు సంబంధించి అప్పటి టీడీపీ ప్రభుత్వం, స్థానిక రాజకీయ నాయకులు స్థల సేకరణ జరగకుండా అడ్డంకులు సృష్టించారు.వీటన్నింటిని అధిగమించి నేడు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు మంజూరు కావడం గమనార్హం.

నాణ్యమైన విద్య అందుతుంది



కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఎంతో మందికి నాణ్యమైన విద్య అందుతుంది. ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి మదనపల్లె ప్రజలు రుణపడి ఉంటారు. ఇప్పటికే మదనపల్లె ఎడ్యుకేషనల్ హబ్‌గా ఉంది.కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యాలయం ఏర్పాటు వల్ల మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయి. – జీవీ ప్రసాద్, రిటైర్డు హెచ్‌ఎం,మదనపల్లె.

తెలుగువారంతా ఏకమై వైఎస్ జగన్‌ను సీఎం చేసుకోవాలి

యూఎస్ఏ వైఎస్సార్‌సీపీ నేత చిల్లాకిరణ్


మాట్లాడుతున్న చిల్లా కిరణ్

రాజంపేట : తెలుగువారంతా ఏకమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నామని యూఎస్ఏ సోషల్‌మీడియా కో-కన్వీనరు చిల్లా కిరణ్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉత్తర అమెరికా నుంచి వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అనేక మంది వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషిచేస్తున్నారన్నారు. ఉత్తర అమెరికాలోని వైఎస్సార్‌సీపీ అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలు సానుకూలతతో ఆన్‌లైన్‌లో ముఖ్యమంత్రికి తమ మనోగతాలను ఇటీవల జరిగిన సోషల్‌మీడియా సమావేశంలో తెలియజేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఉత్తర అమెరికా, వివిధ దేశాలకు చెందిన వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరించామన్నారు. ఉత్తర అమెరికా నుంచి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సేవచేసే భాగ్యం కల్పించిన ఎంపీ పీవీమిథున్‌రెడ్డి, సోషల్‌మీడియా కో-ఆర్డినేటరు సజ్జల భార్గవరెడ్డి, ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రతినిధి పండుగాయల రత్నాకర్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఉభయజిల్లాలోని కడప,రాజంపేట ఎంపీ అభ్యర్థులు, అలాగే రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు తమ వారితో, తమ ప్రాంతాల వారితో ఓటు వేయించేలా ఉత్తరఅమెరికాతోపాటు ఇతర దేశాల్లో ఉన్న వారిని చైతన్య పరుస్తున్నట్లు వివరించారు.

కడప, కమలాపురంలో స్ట్రాంగ్‌రూంల పరిశీలన


కమలాపురంలోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న పోలీసుశాఖ అబ్జర్వర్ ఆర్జిత్ సేన్ ఠాకూర్

కడప అర్బన్/కమలాపురం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కడప, కమలాపురంలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను పోలీసు అబ్జర్వర్ ఆర్జిత్ సేన్ ఠాకూర్ శుక్రవారం తనిఖీ చేశారు. తొలుత కమలాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను నియోజక వర్గ పోలీస్ నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం భద్రత ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చించారు. తరువాత చింతకొమ్మదిన్నె పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్జీపిసి చెక్‌పోస్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లకు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ల గురించి ఆరా తీశారు. ఎలక్షన్ సెల్ ఇన్‌ఛార్జ్, 'దిశ'ఇన్స్‌పెక్టర్ యు. వెంకటకుమార్, కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి, చింతకొమ్మదిన్నె సీఐ శంకర్‌నాయక్, ఎస్ఐ హృషీకేశవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పోలీసుశాఖ అబ్జర్వర్ ఆర్జిత్ సేన్ ఠాకూర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. కడప ఒన్‌టౌన్ సీఐ సి. భాస్కర్‌రెడ్డి, ఎలక్షన్ సెల్ ఇన్‌ఛార్జ్ వెంకటకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తోడేళ్లన్నీ ఏకమైనా ప్రజలు నమ్మరు

ఎంపీ మిథున్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పక్కనే ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : రాష్ట్రంలో తోడేళ్లన్నీ ఏకమైనా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వైఎస్సార్‌సీపీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజంజేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గంగమ్మ గుడివద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు. సీఎంగా పనిచేసిన సమయంలో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పింఛా ప్రాజెక్ట్ పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. రోడ్లను సైతం పీలేరు వరకే వేసుకున్నారని విమర్శించారు. ఏపీ విడిపోవడానికి, ఏపీకి ప్రత్యేక హోదా రాకపోవడానికి కిరణ్ కుమార్‌రెడ్డి కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎంగా పనిచేసి ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపి అభ్యర్థిగా మనముందుకు వస్తున్నారనారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని ఓడించి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ అదినేత చంద్రబాబుకు రాయలసీమలో ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. చంద్రబాబు తన హయాంలో ఒక్క ప్రాజెక్టునైనా రాయలసీమలో నిర్మించారా అని ప్రశ్నించారు. జగనన్న హయాంలోనే రాష్ట్రంలో పూర్తి స్థాయి అభివృద్ధి జరిగిందన్నారు. పొత్తులో భాగంగా పవన్‌కళ్యాణ్ 21 సీట్లు తీసుకుని అందులో సగం సీట్లు చంద్రబాబు అభ్యర్థులనే పెట్టుకున్నారన్నారు. పూర్తిస్థాయిలో పవన్‌కళ్యాణ్ చంద్రబాబుకు అమ్ముడుపోయారనే దానికి ఇదే నిలువెత్తు నిదర్శనం అని చెప్పవచ్చన్నారు.

చంద్రబాబు, పవన్ విమర్శలు అర్థరహితం

రైల్వేకోడూరు అర్బన్ : మతిమరుపు ఉన్న చంద్రబాబు నాయుడు, మెంటలెక్కిన పవన్‌కళ్యాణ్ విమర్శలు పట్టించుకోవాల్సిన అవసరమేలేదని, ప్రజా సంక్షేమాన్ని నలుదిక్కులా గ్రామగ్రామానికి అందిస్తున్న జగనన్నను చూసి వారిరువురికి మెంటలెక్కి రోడ్లపై తిరుగుతున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ ఒక్కడితో పోటీపడలేక ముగ్గురు, నలుగురుతో కలిసి ఎన్నికలకు వస్తున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు పిరికి పందలని తెలిపారు. దమ్ము ఉంటే ఒంటరిగా పోటీ చేసి సవాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత వారికి లేదన్నారు. ఇక్కడ ఇసుక రీచ్‌లే లేవన్నారు. ఏనాడైనా నియోజక వర్గంలో ఇసుక సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను చూసి నవ్వుకుంటున్నారన్నారు. కోడూరు అసెంబ్లీ, రాజంపేటకు సూట్‌కేస్‌తో వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డిని చిత్తుగా ఓడిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ.నాగేంద్ర, బీసీ నాయకులు కొరెడ్డి సిద్ధయ్య, పట్టణ కన్వీనర్ సిహెచ్.రమేష్, జెడ్పీటీసీ రత్నమ్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్, అంబటి మురళి, గునిశెట్టి రమేష్, రౌఫ్, శ్రీరామ్ వినోద్, మల్లు క్రిష్టారెడ్డి, హరిక్రిష్టారెడ్డి, జనార్ధన్‌రాజు, బండారు మల్లి, వైఎస్ కరీముల్లా, మహేశ్‌రెడ్డి, దామర్ల సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు


పార్టీలో చేరిన వారితో ఎంపీ మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ, జనసేన నుంచి కార్యకర్తలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. జనసేన రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి కుప్పాల జ్యోతి, కుప్పాల కిరణ్, వీపీఆర్ కండ్రిగ మాజీ సర్పంచ్ సుబ్బరామరాజుతో పాటు 50 కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగనన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, డిఏబి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి


అన్వర్ బాషా (ఫైల్)

కమలాపురం : కమలాపురం మండలం పెద్దచెప్పలికి చెందిన సుంకర అన్వర్ బాషా (37) విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్ఐ హృషి కేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అన్వర్ బాషా పెద్దచెప్పలిలో పంక్చర్ షాపు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ లాగే శుక్రవారం కూడా షాపు తెరిచాడు. అయితే ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా బంకు ముందు నీళ్లు చల్లాడు. అనంతరం బంకుకు ఉన్న కడ్డీని పట్టుకుని బంకు ఎక్కుతుండగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు.అక్కడ ఉన్న వారు గమనించి అతడిని ఆటోలో చికిత్స నిమిత్తం కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య దిల్షాద్, ఏడేళ్ల కుమార్తె, ఐదేళ్ల, 2 నెలల వయస్సు కలిగిన ఇద్దరు కుమారులు ఉన్నారు. అన్వర్ బాషా మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఎమ్మెల్యే పరామర్శ

గత పంచాయతీ ఎన్నికల్లో అన్వర్ బాషా పెద్దచెప్పలి 6వ వార్డుకు వైఎస్సార్ సీపీ తరఫున వార్డు మెంబర్‌గా గెలిచాడు. అన్వర్ బాషా మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కమలాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సంఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. వారిని పరామర్శించారు. మీకు అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే మృతుని కుటంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఎన్నికల ప్రలోభాలపై సమాచారం ఇవ్వండి

కడప సెవెన్‌రోడ్స్ : ఎన్నికల్లో ప్రజలకు పెద్ద ఎత్తున డబ్బు, మద్యం, ఉచిత బహుమతులు పంపిణీ చేయడం.. లేదా వాటిని ఎక్కడైనా దాచి ఉంచిన సమాచారం తెలిస్తే వెంటనే జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందానికి తెలుపాలని డీఆర్వో గంగాధర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారాన్ని 9154690381 అనే నంబరుకు ఫోన్ చేసి తెలుపాలని, సమాచారం తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. గతనెల 16న ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. జిల్లాలో అక్రమ మద్యం, నగదు, డ్రగ్స్, ఇతర ఉచిత బహుమతుల పంపిణీని అడ్డుకునేందుకు, ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు 22 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 21 స్టాటిక్ సర్వైలెన్స్ టీములను నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేశామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు కొత్తగా జిల్లా ఫ్లయింగ్ స్క్వా డ్‌ను ఏర్పాటు చేశామన్నారు.

మద్యం నియంత్రణపై ప్రత్యేక దృష్టి


రాజంపేటలోని ఎస్ఈబీ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న విజయశేఖర్

రాజంపేట :ఎన్నికల సందర్భంగా మద్యం నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని అనంతపురం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో(ఎస్ఈబీ) డిప్యూటీ కమిషనరు విజయశేఖర్ తెలిపారు. శుక్రవారం రాజంపేటలోని ఎస్ఈబీ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఎన్నికల నియామవళి ప్రకారం శాఖపరంగా తీసుకోవాల్సిన నిర్ణయాలను కచ్చితంగా అమలుచేయాలని ఆయన ఆదేశించారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వీ.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత


మద్యం సీసాలు, నిందితుడితో ఎస్ఐ రామకృష్ణారెడ్డి

కలకడ : 15మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశామన్నారు. మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ దేవళంపేట గ్రామానికి చెందిన గుడ్లూరు చలపతి అక్రమంగా నిల్వ ఉంచిన 15క్వార్టర్ విస్కీ బాటిళ్లను గుర్తించి సీజ్ చేశామన్నారు.నిందితుడిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు.కేసున మోదు చేసి వాల్మీకిపురం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

20లీటర్లు సారాసీజ్: నిందితుల అరెస్ట్


స్వాధీనం చేసుకున్న సారా, నిందితుడితో సీఐ శ్యాంప్రసాద్

పీలేరురూరల్ : పీలేరు మండలం, మేళ్ల చెరువులో 20 లీటర్లు నాటుసారా సీజ్ చేసి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) సీఐ బి.శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం తమకు అందిన రహస్య సమాచారంమేరకు సిబ్బందితో దాడి చేయగా మేళ్ళచెరువు గ్రామానికి చెందిన రఘునాథ 10లీటర్లు సారా కలిగి ఉండగా స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిదంగా కె.వి.పల్లె మండలం, నడింపల్లెకు చెందిన ఇరగంరెడ్డి వద్దనుంచి 10లీటర్లు సారా స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసనమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. అలాగే మేళ్ళ చెరువు అటవీప్రాంతంలో సారాతయారీకి సిద్ధంగా ఉన్న 600లీటర్లు సారాఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. దాడుల్లో ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది గిరిబాబు, సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.